


నవభూమి
హైదరాబాద్
25 జులై,2025 శుక్రవారం పేజీలు:12
www.epaper.navabhoomi.in


# తెలంగాణలో కులగణన నిర్వహణ స్ఫూర్తిదాయకం



- రేవంత్ సర్కార్‌పై రాహుల్ ప్రశంసలు
- కులగణన నిర్వహించడమంటే అంత ఈజీ కాదు
- రేవంత్ సహా కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారు
- దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి
- దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది

**న్యూఢిల్లీ-నవభూమి:** రేవంత్ రెడ్డి సర్కార్‌పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రశంసల జల్లు కురిపించారు. తెలంగాణలో కుల గణనను ప్రభుత్వం స్ఫూర్తిదాయకంగా నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. గురువారం న్యూఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయం ఇందిరా భవన్‌లో తెలంగాణలో కుల గణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణలో కుల గణన సర్వే చేపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు.

55 ప్రశ్నలతో క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఈ కుల గణన చేపట్టారని రాహుల్ వివరించారు. విజయవంతంగా కుల గణన నిర్వహించడమంటే అంత ఈజీ కాదన్నారు.

రేవంత్ సహా కాంగ్రెస్ పార్టీ నేతలు అంచనాలకు మించి రాణించారని కితాబు ఇచ్చారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని రాహుల్ అభివర్ణించారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## సోనియా గాంధీ రాసిన లేఖ నాకు ఆస్కార్ లాంటిది: రేవంత్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ లేఖ రాశారని, ఇది తనకు ఆస్కార్, నోబెల్ బహుమతి వంటిదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణనను తెలంగాణ మోడల్ అని కాకుండా రేర్ మోడల్ అని కూడా అనవచ్చని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవరూ కులగణన చేయలేదని, అందుకే రేర్ మోడల్ అనవచ్చని అభిప్రాయపడ్డారు.

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎన్ని అభివృద్ధి, సంక్షేమ పనులు చేసినప్పటికీ, సోనియా గాంధీ రాసిన లేఖనే తనకు గొప్ప అని వ్యాఖ్యానించారు. మీది కాంగ్రెస్ పార్టీ కాకపోయినా ముఖ్యమంత్రి ఎలా అయ్యారని అందరూ అడుగుతున్నారని, అయితే రాహుల్ గాంధీ ఆత్మతో తన ఆత్మ కలిసిందని ఆయన వ్యాఖ్యానించారు.

రాహుల్ గాంధీ మనసులో అనుకున్న పనులను తాను చేయాలని సంకల్పించానని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన అనుకున్నవన్నీ తాను చేశానని, అందుకే ఇప్పుడు కులగణన విషయంలో తెలంగాణ మోడల్ గురించి దేశమంతా చర్చ జరుగుతోందని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ ఏమైనా చెప్పారంటే అది తనకు బంగారు గీత అని స్పష్టం చేశారు.

## ప్రియాంక గాంధీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీని కలిశారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన పలువురితో సమావేశమవుతున్నారు. ప్రియాంక గాంధీతో భేటీ సందర్భంగా తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వేకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు.ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రియాంక గాంధీ అభినందించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు తాము అండగా ఉంటామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ప్రియాంక గాంధీతో కలిసిన ఫొటోను రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు.

**మోదీ పుట్టుకతో బీసీ కాదు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టుకతో బీసీ కాదని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వే విధానంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కులగణన సర్వే దేశానికి దిక్సూచిలా నిలుస్తుందని అన్నారు. ఈ సర్వేపై కొన్ని వర్గాల నుంచి అభ్యంతరం వచ్చిందని, పరిస్థితులను బట్టి ముందుకు సాగాలని చెప్పి వారిని ఒప్పించామని తెలిపారు. నరేంద్ర మోదీ బీసీల కోసం ఏమీ చేయరని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీల కోసం అన్ని త్యాగాలను చేస్తోందని అన్నారు.

పుట్టుకతో ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ ఓబీసీ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓబీసీల కోసం ప్రధాని మోదీ మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదని కుండబద్దలు కొట్టారు. అయితే దేశం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే త్యాగాలు చేసిందని వివరించారు. గురువారం న్యూఢిల్లీలో కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ మోడల్ అంటే ఏమిటో తెలిపేందుకే ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నట్లు తెలిపారు.

భారత్ జోడో యాత్రలో కులగణనపై రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కులగణన సర్వే చేశామన్నారు. దేశానికి ఒక దశా దిశను చూపించేలా ఈ కులగణన సర్వే చేపట్టామని ఆయన వివరించారు. దాదాపు వందేళ్ల తర్వాత కులగణన ప్రక్రియ నిర్వహించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే దేశవ్యాప్త కులగణనకు కేంద్రం దిగొచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్..

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమే ఎజెండాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. అందులో భాగంగా బీసీ కులగణన, బీసీ రిజర్వేషన్ బిల్లు అంశాలపై కాంగ్రెస్ ఎంపీలకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. న్యూఢిల్లీలోకి కొత్త ఏఐసీసీ కార్యాలయం ఇందిరా భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉభయ సభల సభ్యులు హాజరయ్యారు.

తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అయితే ఈ 42 శాతం రిజర్వేషన్లకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అలాగే ఈ పార్లమెంట్ సమావేశాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపేలా ఉభయ సభల్లో కాంగ్రెస్ ఎంపీలు ఒత్తిడి చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ అగ్రనేతలతోపాటు కాంగ్రెస్ ఎంపీలంతా దాదాపుగా హాజరయ్యారు.

# హోంశాఖకు 'బీసీ రిజర్వేషన్ల' ఆర్డినెన్స్

- రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌పై కేంద్ర సలహా కోరిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ఏజీతో పాటు ఇతర న్యాయ నిపుణులతో గవర్నర్ భేటీ
- ఆర్డినెన్స్‌పై తనకున్న అనుమానాలను వారి ముందుంచినట్లు సమాచారం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు వీలుగా పంచాయతీరాజ్ చట్టం-2018లో ఉన్న రిజర్వేషన్ల గరిష్ఠ పరిమితిని తొలగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేంద్ర ప్రభుత్వ సలహా కోరినట్టు సమా చారం. ఈ ఆర్డినెన్స్ విషయంలో ఎలా వ్యవహరించాలి? న్యాయపరమైన అంశాలేమైనా ఇమిడి ఉన్నాయా? అని ఆయన అడిగినట్టు తెలిసింది. అయితే ఈ విషయాన్ని రాజ్‌భవన్ వర్గాలు ధ్రువీకరించట్లేదు. రెండు రోజుల క్రితం ఇదే అంశంపై ఆయన అడ్వొకేట్ జనరల్ (ఏ.జీ)తో పాటు ఇతర న్యాయ నిపుణులతో గవర్నర్ భేటీ అయ్యారు. ఆర్డినెన్స్‌పై తనకున్న అనుమానాలను వారి ముందుంచారు. ఈ అంశం రాష్ట్ర పరిధిలో ఉందా, ఆర్డినెన్స్ న్యాయపరంగా నిలుస్తుందా? అని ప్రశ్నించినట్టు.. రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీం తీర్పు గురించి ఆయన ప్రస్తావించినట్టు సమాచారం.

ఈ అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాల గురించి.. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018లోని సెక్షన్ 285(ఏ)కి మాత్రమే సవరణ చేయాలన్న సర్కారు నిర్ణయం గురించి అడ్వొకేట్ జనరల్ ఆయనకు విపులంగా వివరించినట్టు తెలిసింది. కాగా హైకోర్టు సూచించిన మేరకు రిజర్వేషన్ల ఖరారుకు గడువు శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో ఈ అంశంపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో నిర్వహించే క్యాబినెట్ భేటీలో చర్చించాలని సర్కారు ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిసింది. రిజర్వేషన్ల కల్పనపై ముందుకెలా వెళ్లాలనేదానిపైనా చర్చించి, నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులకి సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. వర్షం దెబ్బకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో మాదాపూర్, మియాపూర్, నాలెడ్జ్ సిటీ ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. వర్షంతో పలు ప్రాంతాల్లో రోడ్లపైకి వరద నీరు చేరింది. హైటెక్ సిటీ ఫ్లైఓవర్‌పై వాహనాలు నిలిచిపోయాయి. ఒక వాహనం బ్రేక్‌డౌన్ కావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వర్షపు నీటితో ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం నెలకొంది. మియాపూర్ ఆల్విన్ కాలనీ- బొల్లారం చౌరస్తా వరకు వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి.గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండి వరదనీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. భారీ వర్షసూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. వర్షాలు, వరదలతో ఎలాంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# ప్రజలకు పరిశుభ్రమైన ఆరోగ్యం అందించడానికి ఎంటమాలోజి సిబ్బంది కృషి చేస్తున్నారు

### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 24:**-ప్రజలకు పరిశుద్ధమైన ఆరోగ్యం అందించడానికి వారి వారి పరిసర ప్రాంతాల్ని శుభ్రం చేయటంలో ఎంటమాలాజీ మలేరియా నివారణ విభాగం అధికారులు సిబ్బంది కృషి చేస్తున్నారని మచ్చు బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజు జితేంద్ర నాథ్ చెప్పారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క ఎంటమాలజీ కార్మికుల బృందానికి వార్షిక భద్రతా కిట్‌లను పంపిణీ చేశారు, వారి అంకితభావం మరియు మన సమాజాలను నిర్వహించడంలో కీలక పాత్రను గుర్తించి సహకరించాలని కోరారు. ప్రతి కార్మికులకు భద్రతా కిట్‌లో 1 టవల్స్ 36 సంతూర్ సబ్బుల్ను 1 రెయిన్‌కోట్స్ 2 జతల హ్యాండ్ గ్లోవ్‌ల్ను 6 లీటర్ల పారాచూట్ ఆయిల్స్ 1 క్యాప్స్ 1 జత బీటా షూల్ను 6 బాటిల్స్ శానిటైజర్స్ 1 ప్యాక్ ఫేస్ మాస్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు .ఈ ముఖ్యమైన వస్తువులు పారిశుధ్య కార్మికుల రోజువారీ అవసరాలను తీర్చడానికి, ముఖ్యంగా వర్షాకాలంలో, వారి ఆరోగ్యం, భద్రత మరియు పనిలో గౌరవాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడ్డాయి. వారి అవిశ్రాంత ప్రయత్నాలు మనందరికీ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగరాన్ని తీర్చిదిద్దడానికి వారి కృషి ఎంతో ఉందని కొనియాడారు

# కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గర్భిణులకు కిట్ల పంపిణీ



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, జూలై 24:**- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్‌లో భాగంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అల్వాల్‌లోని కొంతమంది తల్లులకు కేసీఆర్ కిట్‌లను పంపిణీ చేశారు, యాదగిరి, లింగారెడ్డి, అరుణ్, రెహమత్, సాజిద్, అరవింద్, పోచియాహా, ఆరిఫ్ మరియు ఇతరులతో కలిసి

# ఆర్‌ఓబి నిర్మాణం చేపట్టాలి

### కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైభవ్‌కు ఎంపీ ఈటల విజ్ఞప్తి

**మేడ్చల్- జూలై 24:**(నవభూమి ప్రతినిధి)మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని అయోధ్య చౌరస్తా వద్ద ఆర్‌ఓబి పనులను త్వరగా చేపట్టాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కోరారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను ఎంపీ ఈటెల రాజేందర్ కలిసి కోరారు. బ్రిడ్జి నిర్మాణం కోసం 92 కోట్ల 70 లక్షల నిధులు కేటాయింపు చేయాలని కేంద్రమంత్రి లీటర్ల రాజేందర్ కోరారు.

# నిరుపేద విద్యార్థులకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేయూత






**కుత్బుల్లాపూర్ - జూలై 24:**(నవభూమి ప్రతినిధి)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా బహదూర్ పల్లి లోని కెఎం.పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సౌజన్యంతో నిర్వహించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకుల ద్వారా వొకేషనల్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ ను కట్ చేసి, కళాశాల ఆవరణలో చెట్లను నాటి కేటీఆర్ కి జన్మదినశుభాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ ను కేంద్ర బిందువుగా అభివృద్ధి పరిచి పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చి ప్రపంచపటంలోనే హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్ తెచ్చిన నాయకులు కేటీఆర్ ని, కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలుమరెన్నోజరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నాయకులు సగ్గిడి పద్మా రావు, సత్యనారాయణ, మురళీ, దామోదర్, నారాయణ రావు, వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్

# పంపిణీ చేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:**సీనియర్ కాంగ్రెస్ నాయకులు,హెచ్ బి కాలనీ డివిజన్‌అధ్యక్షులు పొలిపాక అంజయ్య జన్మదినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ ను,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు,అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంజయ్య పార్టీ పటిష్టతకు నిర్విరామంగా కృషి చేశారాని,తన జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం విద్య పై తనకు ఉన్న మక్కువను ప్రతిబింభిస్తుందని పేర్కొన్నారు.రేవంతన్న సర్కార్ విద్యావ్యస్థలో విప్లవాత్మక మార్పులు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బాగా చదువుకొని,ఉన్నత విద్యను అభ్యసించి బాధ్యత గల పౌరులుగా తమ పాఠశాలకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్,నవీన్,జెమినీ, వేణు,యాదగిరి,రాజు,ఉదయ్



కిరణ్,మల్లేష్,సుజాత,నవీన్,కిషోర్,నిక్కీ,రజిత, జ్యోతి,సురేషగౌడ్, హర్ష రెడ్డి,సుబ్బు,యాకుబ్, సమయ్య,కిషోర్,కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

# నిర్వహించిన బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి







**కుత్బుల్లాపూర్ - జూలై 24:**(నవభూమి ప్రతినిధి)నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని ఆలయ కమిటీ శ్రీరామ్ నగర్ ఏ లో గల శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ నాగదేవత ఆలయం లో దేవేందర్ నగర్ పెద్దమ్మ అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి, అనంతరం అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి నాయకులు గాజులరామారం 125 డివిజన్ కార్పొరేటర్ శ్రీ రావుల శేషగిరి శ్రీరామ్నగర్ ఏ ఆలయ చైర్మన్ నేమూరి సతీష్ గౌడ్, వైస్ చైర్మన్ నేమూరి రమేష్ గౌడ్, ఆలయ ధర్మకర్త నేమూరి నరేష్ గౌడ్, గౌరవ సలహాదారులు ఈశ్వరయ్య, బాలయ్య, లక్ష్మణ్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నేమూరీ శ్రీనివాస్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ బీవీ రమణయ్య, అర్రస్ మహేష్ కుమార్ , అమర్ దేవేందర్ నగర్ ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య మధు స్వామి రాజు మహేష్ హేమంత్ శ్రీకాంత్ తిమ్మప్ప సింహాద్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆలయ కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు తదితరులకి ధన్యవాదాలు తెలియజేశారు

# అల్వాల్లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 24:** –బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఏటా నిర్వహిస్తున్న '' గిఫ్ట్ ఎ స్మైల్ " కార్యక్రమం గురువారం ఆల్వాల్ లో సర్కిల్ దగ్గర బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి,మున్సిపల్ శానిటేషన్ మహిళలకి చీరల పంపిణి, డెలివరీ మహిళ కు కెసిఆర్ కిట్ ను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందిగంట శ్రీధర్, అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం కౌన్సిలర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, సీనియర్ నాయకులు డొలీ రమేష్ , ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ఫలహారపు బండి ఊరేగింపు

### హాజరైన సినీ నటుడు సుమన్,జయలలిత



**ఉప్పల్ -నవభూమి:** పాతబస్తీ గొల్లకిడికిలోని శ్రీబంగారు మైసమ్మ దేవాలయంలో 18 వ వార్షిక బోనాల ఉత్సావాలలో భాగంగా అమ్మవారి ఘటం, ఫలహారపు బండి ఊరేగింపు ఆలయ పుర వీధుల గుండా అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్,సినీ ఆర్టిస్ట్ జయలలితలు అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఫలహారపు బండి ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుస్తె శ్రీకాంత్,శ్రీబంగారు మైసమ్మ దేవాలయం చైర్మన్ గుడ్ల శ్రీను, సలహా దారులు ఎస్.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో జంట సర్కిల్‌లో డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులో

## అవకతవకలపై విచారణ చేపట్టాలి: ప్రజాసంఘాలు డిమాండ్

**కుత్బుల్లాపూర్ - జూలై 24:** (నవభూమి ప్రతినిధి)ప్రభుత్వ డబుల్ .బేడ్ రూమ్ కేటాయింపులోజరిగినఅవకతవకలను అక్రమాలను విచారించాలి ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. గురు వారం గాజులరామరం సర్కిల్ డిప్యూటి కమిషనర్ మాల్లారె డ్డినీ వినతిపత్రంఅందజేశారు..కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కుత్బుల్లాపూర్ గాజులరామారం జంట సర్కిల్లో గత ప్రభుత్వం పేదలకుకేటాయించవలసిన రెండు పడకల గదులను పేదలకు కాకుండా కాసులు ఇచ్చిన వారికే అక్రమార్కులకు కేటాయింపులు జరిగాయని చాలామంది ఇండ్లు ఉన్న వారికి రెండు పడకల గదులను కేటాయించారని డబ్బులు లావాదేవీలతో ప్రజా ప్రతినిధులు అధికారులకు తప్పుడు లబ్ధిదారుల జాబితా తయారుచేసికేటాయించారని వీటి పైన సిఐ సిఐడి పోలీసులతో విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజా సంఘాల డిమాండ్ చేస్తూ ఉన్నాయి అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను గుర్తించి ఈ ప్రభుత్వం నిజమైన పేదలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రజా సంఘాల నాయకులు దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల



అమర్ బాబు అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అభిజే జేమ్స్ రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయౌ అధ్యక్షులు కూడా ఐలయ్య గౌడ్ కుమారి రాణి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పాపయ్య కుంట డ్రైనేజీ -వర్షపునీరు సమస్యను పరిష్కరించండి

- వర్షం పడుతుండడంతో కాలనీలో డ్రైనేజీ నీరు కురుస్తుండడంతో దుర్వాసన
- పాపయ్య కుంట నుంచి నీరు బంద్ చేస్తామని ఆకులు సతీష్ హెచ్చరిక
- సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు


**కుత్బుల్లాపూర్ - జూలై 24:** (నవభూమి ప్రతినిధి)నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 105, నిజాంపేట్ లో పాపయ్య కుంట 8.3 ఎకరాల్లో విస్తరించుండగా దాదాపు 3 ఎకరాలు పార్కు చేయడం జరిగింది. ఐదు ఎకరాలు చెరువు నందు 2021 వరకు ఎలాంటి మురికి నీరు కలిసే అవకాశం లేకుండా మంచినీటి చెరువుగా ఉండేది. 2021 లో ఎస్ ఎన్ డి పి పనులంటూ తురుకచెరువు 43 ఎకరాల్లో విస్తరించి ఉన్న చెరువులో కొచ్చే వర్షపు నీరు డ్రైనేజ్ వాటర్ ఇంతకుముందు ఇరిగేషన్ నాల ప్రకారం రాజధాని స్కూల్ మీదుగా బండారు లేఔట్ రెడ్డి అవెన్యూ నుంచి సిరి బాలాజీ కి వెళ్ళేది, కానీ ఎస్ ఎన్ డి పి కర్నూల్ లో భాగంగా 4 ఎకరాల తురక చెరువు నీళ్లన్నీ ఐదు ఎకరాల పాపాయి కుంటలో కలపడం అప్పటి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు అధికారులు కుట్ర చేసి డ్రైనేజ్ వర్షపు నీరు పైకుంటలోకి తీసుకొచ్చి కలపడం కాకుండా పాపయ్య కుంట నుండి సిరి బాలాజీ వారికి పైప్ లైన్ గాని ఎస్ ఎన్ డి పి పని గాని చేయకపోవడం వల్ల వర్షం పడిన ప్రతిసారి పాపయ్యా కుంట మత్త డి నుండి సిరి బాలాజీ దాకా రోడ్డుపై నీళ్లు మోకాలు లోతు ప్రవహించి ప్రతిసారి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు ప్రజా ప్రతినిధులు సమస్యను పరిష్కరించడం లేదని, కార్పొరేషన్ మొత్తంలో ఎస్ ఎన్ డి పి 93 కోట్లతో చేసిన పనుల్లో2.20 కోట్ల వ్యయంతో పాపాయి కుంట నుండి సిరి బాలాజీ దాకా పనులు ఆమోదించిన ఇప్పటివరకు కనీసం పని ప్రారంభించలేదు, కానీ ప్రతి వర్షాకాలం శ్రీనివాస్ నగర్ కాలనీ నుంచి సిరి బాలాజీ వరకి రోడ్డు ఎప్పుడు మునుగడ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, నిధులు కేటాయించిన పని చేయకుండా నిధులు ఎక్కడికి వెళ్లాయని ఆకుల సతీష్ ప్రశ్నించారు. తక్షణమే పాపయ్య కుంటలోకి తుర్కచెరువు నుండి నీళ్లు రాకుండా రాజధాని స్కూల్ మీదుగా రెడ్డి అవెన్యూ వద్ద ఎస్ ఎన్ డి పి లో కలపాలని డిమాండ్ చేశారు. పాపయ్య కుంటలోకి మురికి నీరు రాకుండా చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేయడం కాకుండాసమస్యనుపరిష్కరించకుంటే ఎస్ ఎన్ డి పి నుంచి పాపాయి కుంటలకు వచ్చే నీటిని బంద్ చేస్తామని హెచ్చరించారు..









# శ్రీశివ శంకర మహా మాయి దేవాలయంలో మహా మాయి దేవి విశేషపూజలు

### అన్న ప్రసాద వితరణ





**ఉప్పల్ -నవభూమి:**శ్రీశివ శంకర మహా మాయి దేవాలయం,ఉప్పల్ లో ఆషాడ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు,అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పాజి బలవంతచారి,బిక్షపతి,రాజగోపాల చారి,శ్రీనివాస్,చోల్లేటి పురుషోత్తంచారి,బ్రహ్మచారి,శ్రీనివాస్,శ్రీధర్,పాలేర్ల గోపి,సతీష్,రాజు,శ్రీనివాస్,రాజ మల్లేష్ చారి,బజార్ జగనాథ్ గౌడ్,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి,సాగర్,దానోజు ప్రవీణ్,కృష్ణ రెడ్డి,మామిల్ల బాలరాజ్,మేకల దయాసాగర్ రెడ్డి,గుండాల అనిల్ రెడ్డి,నర్సింహా చారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్,మహేష్,జగన్,బిక్షపతి, ప్రభుదాత్,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,పాపయ్య గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్,బింగి దీపు గౌడ్,యాపురం శ్రీనివాస్,మాదువు లక్ష్మణ్, సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# కేటిఆర్ జన్మదిన సందర్భంగా కేసీఆర్ కిట్లను అందజేసిన ఎమెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ - జూలై 24:**(నబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ గారి జన్మదిన సందర్భంగా గిఫ్ట్ స్మైల్ కార్యక్రమం భాగంగా శంభీపూర్ లోని కార్యాలయంలో కేసీఆర్ కిట్లను తల్లి బిడ్డలకు అందజేసిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్రాజుఈకార్యక్రమములోకార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇమ్యునైజేషన్ షెడ్యూల్ పూర్తి చేయడం: 4.6 ఏళ్లల్లో బూస్టర్

# ప్రాముఖ్యత: పిల్లల వైద్యులు డాక్టర్ సిహెచ్ఎస్ఆర్ వర ప్రసాద్

■ **ఎస్వి చైల్డ్ కేర్ క్లినిక్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్**

**ఖైరతాబాద్ జూలై 24 (నవభూమి ప్రతినిధి):-** భారతదేశంలో బాల్యదశలో అందించే టీకాల పరంగా పురోగమిస్తున్నప్పటికీ, పిల్లల టీకా షెడ్యూల్‌లో కీలకమైన పాఠశాల ప్రవేశ వయస్సులో అందించాల్సిన డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు పోలియో యొక్క బూస్టర్ మోతాదును విస్మరించవద్దని నిపుణులు తల్లిదండ్రులను మరియు ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను కోరుతున్నారు.బాల్యంలో అందించే టీకాలు వారికి ప్రాథమిక రక్షణను అందిస్తున్నప్పటికీ, కాలక్రమేణా డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు రోగనిరోధక శక్తి తగ్గుతుందని శాస్త్రీయ ఆధారాలు చూపిస్తున్నాయి. పిల్లలు సకాలంలో బూస్టర్ షాట్లు పొందకపోతే, వారు ఆరోగ్య పరంగా ప్రమాదంలో పడవచ్చు. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (ఎన్ఐపి) 6, 10, మరియు 14 వారాల వయస్సులో డిటిపి టీకాను, తరువాత 16.24 నెలల వయస్సులో బూస్టర్‌ను, మరియు 6 మరియు 14 వారాల వయస్సులో 2 ఫ్రాక్షనల్ డోస్ పోలియోను సిఫార్సు చేస్తుంది.పాఠశాలకు వెళ్లడం ప్రారంభించడం అనేది పిల్లల జీవితంలో పెద్ద మార్పును సూచిస్తుంది. వారి రోగనిరోధక వ్యవస్థలు ఈ మార్పును నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలి, అందుకే ఈ దశలో బూస్టర్లు అవసరం" అని లిహైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరిలోని ఎస్ వి చైల్డ్ కేర్ క్లినిక్‌లోని శిశువైద్యుడు డాక్టర్ సిహెచ్. ఎస్.ఆర్. వర ప్రసాద్ చెప్పారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఇటీవల కాలంలో పిల్లలు 4 - 6 సంవత్సరాల మధ్య వయస్సులో డిపిటి, పోలియో బూస్టర్ మోతాదులను పొందాలని సిఫార్సు చేస్తుంది. ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాప్తి చెందే కొత్త వాతావరణాలలో ఈ షెడ్యూల్ వారిని రక్షించడంలో సహాయపడుతుంది".



టీకాల ప్రాముఖ్యత గురించి ఎక్కువ మంది తెలుసుకుంటున్నందున, అనేక పాఠశాలలు నవీకరించబడిన ఆరోగ్య, టీకా రికార్డులను అడగడం ద్వారా సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది కేవలం ఒకసారి చేసే పని కాదు, ఆరోగ్యంగా ఉండటానికి మనం దానిని అనుసరించాల్సిన అవసరం ఉంది. పాఠశాలకు వెళ్లడం ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి, అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఇది ఉత్తమ మార్గాలలో ఒకటి.

# కాంగ్రెస్‌కు తొత్తులుగా మారిన హైడా అధికారులు

■ **కేటిఆర్ బర్త్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించమనడం సిగ్గుచేటు**

**కుత్బుల్లాపూర్ - జూలై 24:(నవభూమి ప్రతినిధి)**హైదరాబాద్ లో కురుస్తున్నటువంటి కుండపోత వర్షాన్నికి రోడ్లన్నీ జలమయమై ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వత్తాసు గా పనిచేస్తున్న హైడ్రా జిహెచ్ఎంసి అధికారులు వారి యొక్క సిబ్బందికి స్పెషల్ డ్యూటీ కింద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని హైదరాబాద్ మొత్తంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసినటువంటి ఫ్లెక్సీలను తొలగించమని చెప్పడం సిగ్గుచేటు అని 129 డివిజన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఎద్దేవా చేశారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సంవత్సరం నరగా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులను సిబ్బందిని కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లుగా మార్చుకోవడం సిగ్గుచేటని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రుద్ర అశోక్ పార్టీ నాయకులు ముకుందరావు రవికుమార్ బద్దం కిరణ్ దేవిడ్ జై కృష్ణ , శేఖర్ , చోటు ,శివ తదితరులు పాల్గొన్నారు..



# సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 24**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అఖిల భారతీయ మజ్దూర్ సంఘ్ సఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి కొత్త కాపు లక్ష్మారెడ్డి బి.ఎం.ఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జ్ మెంబర్ స్టాండింగ్ కమిటీ ఫోర్మోల్ పులి రాజిరెడ్డి డిమాండ్ చేశారు గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొగ్గు పరిశ్రమలోని అన్ని కంపెనీలలో రెగ్యులర్ కార్మికుల సంఖ్య రోజురోజుకు తగ్గుతుందని కాబట్టి రెగ్యులర్ ఉద్యోగులను వీలైనంత త్వరగా నియామకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు బి ఎం ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం రమాకాంత్ ప్రధాన కార్యదర్శి సింగరేణి పెన్షనర్స్ అసోసియేషన్ పి మాధవ్ నాయక్ కార్యదర్శి ఏ బి కే ఎం ఎస్ టి ఎస్ పవన్ కుమార్ స్టాండింగ్ రైజర్ కమిటీ సభ్యులు యాదగిరి సత్తయ్య అధ్యక్షులు సారంగపాణి ప్రధాన కార్యదర్శి తదితరులు డిమాండ్ చేశారు బొగ్గు ఉత్పత్తిలో కోల్ ఇండియా అనుబంధ సంస్థలన్నీ నైవేలి ఇగ్నైట్ కంపెనీ పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ హెచ్పిసి వేతనాలు చెల్లింపు సామాజిక భద్రత క్వార్టర్ సౌకర్యము ఉద్యోగ భద్రత వార్షిక బోనస్ పీ ఎల్ ఆర్ క్రమశిక్షణ బద్ధమైన చెల్లింపు కచ్చితంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు సీఎం పిఎఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించాలని పదవి విరమణ చేసిన ఉద్యోగులకు సమాచారం పరిష్కరించాలని ఈపీఎఫ్ తరహాలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ 15000 పెన్షన్ పథకంలో 1.6% శాతం సహకరిని జమ చేయాలని వారు కోరారు పదవి విరమణ చేసిన ఉద్యోగులకు వెయ్యి రూపాయల కనీస పెన్షన్ అందేలా చూడాలని అనుబంధ తేదీ వీలైనంతత్వరగా బకాయిలు చెల్లించాలని వారు కోరారు సింగరేణి కోల్ ఇండియా అనుబంధ సంస్థలన్నీటిలోనూ నైవేలి లోను మల్టీస్పెషల్టి ఆస్పత్రులు నిర్మించాలని వారు కోరారు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు నగదు రైతా చికిత్స అందించాలని పదవి విరమణ చేసిన ఉద్యోగులందరికీ వీలైతే త్వరగా స్మార్ట్ కార్డులు అందించాలని కోరారు వ్యవస్థ ఐ ఆర్ వ్యవస్థను నిర్ధారించాలని సింగరేణి కోల్ ఇండియా అనుబంధ సంస్థలన్నీ మెరుగుపరచడం ద్వారా సామర్థ్యాన్ని పెంచారని వీరం త్వరగా పక్షపాత వైఖరి ఆపాలని వారు కోరారు సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు అందరికీ సొంతింటి పథకం పర్యంపై ఇన్కం టాక్సీ రియంబర్స్మెంట్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో కార్యనిర్వాక అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎతిపతి సారంగపాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు






**ఉప్పల్ -నవభూమి:**చేనేతకు అండగా..ఐటీకి బ్రాండ్ అంబాసిడర్ గా, తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన నవ యువ నాయకుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా మల్లాపూర్ వార్డ్ కార్యాలయంలో కేక్ కట్ చేసి మొక్కలు నాటిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అనంతరం నాచారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు,హబ్సిగూడ చౌరస్తా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కట్ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఉప్పల్ -నవభూమి:**తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేటీఆర్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్‌ఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి,ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు,

## డెంగ్యూ జ్వరంతో వివాహిత మృతి

**తల్లాడ, నవభూమి, జులై 24:** తల్లాడ గ్రామంలో సొసైటీ ఆఫీస్ రోడ్డు నందు నివాసం ఉంటున్న శ్రీదేవి హోమియో ఆసుపత్రిలో యోగా ఇన్స్ట్రక్టర్గా పనిచేస్తున్న ఆమెకు డెంగ్యూ జ్వరం తో చనిపోయింది ఆమె భౌతికకాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, హోమియో సిబ్బంది, నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. శ్రీదేవికి 10 సంవత్సరాల కుమార్తె ఉన్నది ఆమె కూడా డెంగ్యూతో బాధపడుతుంది ఖమ్మం హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఉంది. తల్లి చనిపోయిన విషయం పాపకు తెలియదని కుటుంబీకులు వారి యొక్క బాధ కుటుంబీకులను,పరిసర ప్రాంత ప్రజలను కన్నీటి పర్వతం చేసింది.

## వివేకానంద నగర్ డివిజన్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసిన కార్పొరేటర్ రోజాదేవి, రంగారావు దంపతులు
- తెలంగాణను ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా కేటీఆర్ చేశారు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 24:**–శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మాధవరం రోజా దేవి, రంగారావు దంపతులు బాగ్ అమీర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బాగ్ అమీర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, ఇండోర్ క్రీడా సామాగ్రిని కార్పొరేటర్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి రంగారావు మాట్లాడుతూ...శ్రీ కేటీఆర్ తన నాయకత్వ విజ్ఞానంతో, ప్రత్యేక దూరదృష్టితో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, తెలంగాణను ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా చేశారని కొనియాడారు. కేటీఆర్ ఆయురారోగ్యాలు, సంతోషాలు, విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆమె అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ఆయన మరిన్ని ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, తీగల కృష్ణారావు, బాబు, జగదీష్ గౌడ్, రవీందర్రావు, నరహరి, హరీష్, విష్ణు, సంతోష్, మాధవి రెడ్డి, శైలజ, అనిత, రాధిక, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా మరో పోరాటానికి మాలలు సిద్ధం కావాలి

- మాలల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జులై 24:** వర్గీకరణకు వ్యతిరేకంగా మరో పోరాటానికి సిద్ధం కావాలని మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ పిలుపునిచ్చారు .హైదరాబాద్ నగరంలోని ఈఎన్టీ హాస్పిటల్ ఎస్ వి ఎం గ్రాండ్ హొటల్ హాల్ లో గ్రేటర్ హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రమాల సంఘాల జేఏసీ. ఆధ్వర్యంలో తెలంగాణ హెల్త్ విభాగంలో అధ్యక్షునిగా ఎన్నికైన దేవదాసు కి అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మాందాల భాస్కర్.. గౌరవాధ్యక్షులు. చెరుకు రామచందర్.. గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ వారు మాట్లాడుతూ. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో 99 ద్వారా ఎస్సీలను వర్గీకరిస్తు గ్రూప్ త్రీ లో మాల,మాల ఉపకులాలను చేరుస్తూ.. రోస్టర్ విధానం ను ఏకపక్షంగా చేస్తూ మాలలు,మాల ఉపకులాలకు విద్య అవకాశాలలో,ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండా కుట్రలు చేసినారని... తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 30లక్షల మందికి పైగా ఉన్న మాల సమాజాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాపరంగా, ఉద్యోగ పరంగా ఉన్న అన్ని అవకాశాలను పూర్తిగా కాలరాసే విధంగా జీవో తీసుకొచ్చిరని నేడు జరుగుతున్న అడ్మిషన్లలో. ఇంజనీరింగ్, మెడికల్,నీట్ పిహెచ్డి. సీట్లలో పూర్తిగా మాలలకు దక్కకుండా అన్యాయం చేసరని.. వెంటనే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయాలని... గత 30 సంవత్సరాలుగా. తెలంగాణ లో మాల ఉద్యోగులకు, మాల నిరుద్యోగులకు, మూల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఒక సంక్షేమ పథకం కూడా రాకుండా పోయిందని.. దీన్ని మాలలందరూ సంఘటితంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని.. పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో ఉన్న మాల మంత్రులు మాల శాసనసభ్యులు,మాల శాసనమండలి సభ్యులు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాల నాయకులు అన్నిరాజకీయ పార్టీలలో ఉన్న మాల నాయకులు, తెలంగాణలో మాలలకు జరుగుతున్న.అన్యాయం పై ఒక ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి సమస్యను పరిష్కరించాలని.. ఒకవేళ సమస్య పరిష్కరించకపోతే గత డిసెంబర్ జరిగిన “మాలల సింహ గర్జన” తరహాలో లక్షలాదిమంది మాల ప్రజలతో,మాల ఉద్యోగులతో మాల విద్యార్థి,యువకులతో చలో హైదరాబాద్ నిర్వహిస్తామని. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని. మాల సంఘాల జేఏసీ నాయకులు హెచ్చరించారు.. ఇప్పటికే అనేక మంది మాల ఉద్యోగుల మీద ఏసీబీ కేసు లలో ఇరికించి అనేక ఇబ్బందులు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోస్టర్ విధానం వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయం మీద.. ప్రతి జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహిస్తామని. మాల ఉద్యోగులను విద్యార్థులను, యువకులను చైతన్యవంతం చేస్తామని వారు తెలిపారు.. ఈ యొక్క సమావేశంలో గ్రేట్ హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల ఉద్యోగుల సంఘాల నాయకులు. మాల విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

## జేఎన్టీయూహెచ్ ఉపకులపతికి విద్యార్థి నాయకుల అభినందనలు

- అవినీతి అరికట్టడంపై ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి నిర్ణయాలను ప్రశంసించిన విద్యార్థి సంఘాలు




**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 24:**–జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డిని విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. ఆయన ఇటీవల చేసిన జర్మనీ పర్యటన విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి చేస్తున్న కృషి పై శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయ అభ్యున్నతికి అడ్డుగా మారుతున్న అవినీతి, అక్రమాలపై వీసీ గారు తీసుకుంటున్న కఠిన నిర్ణయాలను విద్యార్థి నాయకులు హృదయపూర్వకంగా అభినందించారు. యూనివర్సిటీ పరిపాలనలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంచేలా ఇటీవల చేపట్టిన పరిపాలనా మార్పులు కీలకంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఒత్తిడికి లొంగకుండా తీసుకున్న నిర్ణయాలకు విద్యార్థుల మద్దతు... వివిధ ఒత్తిళ్లను ఎదుర్కొంటూ, న్యాయబద్ధంగా నిర్ణయాలు తీసుకుంటున్న ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి సహనం, శక్తిని విద్యార్థి నాయకులు మెచ్చుకున్నారు. విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషికి వారు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు డాక్టర్ శాడగొండ కరుణాకర్ రెడ్డి, అశోక్ గౌడ్, అంబటి తేజ, భాను ప్రకాష్ నాయక్, తిరుపతి తేజ, సాగర్, అభి పాల్గొన్నారు. భవిష్యత్‌లో యూనివర్సిటీ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని వారు ఉపకులపతికి హామీ ఇచ్చారు.

# మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఇళ్లపై ఐటి అధికారులు సోదాలు చేస్తున్నారని వచ్చిన వార్తలు అవాస్తవం



**కుత్బుల్లాపూర్ - జూలై 24:**(నవభూమి ప్రతినిధి)మాజీ మంత్రి , ఎమ్మెల్యే మల్లారెడ్డి,అతని కుమారుడు భద్రా రెడ్డి,కోడలు ప్రీతి రెడ్డి ఇళ్లపై ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారని వచ్చిన వార్తలు అవాస్తవమని మల్లారెడ్డి విశ్వ విద్యా పీఠ్ వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి. 2022 లో కాళోజీ రావు యూనివర్సిటీ పీజీ సీట్ల విషయంలో తమ కళాశాల పై వేసిన కేసు విషయంలో వరంగల్ పోలీసులు వచ్చి విచారణ లో భాగంగా నోటీస్ ఇచ్చారు అని తెలిపారు. ఈ రోజు ఉదయం 6 గంటలకు పోలీసులు రావడంతో అందరూ ఐటీ అధికారులు వచ్చినట్లు ప్రచారం జరిగింది. ఈ విషయంలో తమ యూనివర్సిటీ లో అడ్మిషన్స్ అన్ని సక్రమంగా జరిగాయని ఎప్పుడు కూడా విద్యార్థుల విషయంలో అవకతవకలుజరగకుండాచూడటంలో మల్లారెడ్డియూనివర్సిటీ జాగ్రత్తలుతీసుకుంటుందని తెలిపారు.

# కేటిఆర్ జన్మ దినోత్సవం సందర్భంగా సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి స్వీపర్లకు మహిళలకు చీరలు, డ్రెస్సుల పంపిణీ



**కుత్బుల్లాపూర్ - జూలై 24:**(నవభూమి ప్రతినిధి)టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి డివిజన్లోని స్వీపర్లకు మహిళలకు చీరలు, పురుషులకు డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు మంగ ఉపాధ్యక్షురాలు పద్మావతి డివిజన్ జనరల్ సెక్రెటరీ శివాజీ , వరలక్ష్మి , రత్న సంధ్య రాంబాబు , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో పుణ్యం



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 24** : అన్నదానం అన్ని దానాల కంటే గొప్పదని, అమావాస్య రోజున అన్నదానం చేయడం వలన ఎంతో పుణ్యం లభిస్తుందని అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుల పేర్కొన్నారు. గురువారం అల్వాల్ పట్టణ పరిధిలోని ఐస్ ఫ్యాక్టరీ వెళ్ళే రోడ్డు పక్కన (జొన్నబండ), అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గుండా జగ్గయ్య, కోశాధికారి ఉప్పల నరేందర్, కార్యనిర్వాహక కార్యదర్శి అయిత సత్యం, సభ్యులు చిదుర శ్రీహరి, గుమ్మడవెల్లి శ్రీనివాస్, పొద్దుటూరు నాగేశ్వరరావు, చంద మల్లేశం, గంగ మల్లేశం, తడక వెంకటేశం, అమర బాలేష్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి.. జిల్లాల్లో పర్యటించండి

- ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ
- సంగారెడ్డి నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి
- హైరిస్క్ జోన్లలో ప్రివెంటీవ్ మెజర్స్‌పైన దృష్టి పెట్టాలని ఆదేశం







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 24:**వరద ప్రభావిత ప్రాంతాల నుంచి గర్భిణులను తరలించాలని సూచన హాస్పిటళ్లలో సానిటేషన్‌పై స్పెషల్ ఫోకస్.. పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలు హాస్పిటల్ క్యాంటీన్లలో తనిఖీలు చేయాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు సూచన ఇంట్లోనే ఫ్రెష్‌గా వండుకుని తినాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి రాష్ట్రంలో వర్షాలు, వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. తక్షణమే జిల్లాలకు వెళ్లి, ప్రభుత్వ హాస్పిటళ్లను సందర్శించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ మేరకు సంగారెడ్డి పర్యటనలో ఉన్న మంత్రి.. హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఇతర ఉన్నతాధికారులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రివెంటివ్ మెజర్స్‌పైన దృష్టి సారించాలని అధికారులకు మంత్రి సూచించారు. కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పంచాయతీరాజ్, మునిసిపల్ డిపార్ట్‌మెంట్లను అలర్ట్ చేయాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో అవేర్‌నెస్ క్యాంపులు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో యాంటిలార్వాల్ ఆపరేషన్స్, ఫాగింగ్, ఇండోర్ స్ప్రేయింగ్ విస్తృతంగా చేయాలన్నారు. క్రమం తప్పకుండా మంచి నీటి నమూనాలను పరీక్షించాలన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రభుత్వ హాస్పిటళ్లలో ఓపీ, ఐపీ పెరిగే అవకాశం ఉన్నందున, ఓపీ కౌంటర్లను పెంచాలని, అవసరమైతే ఓపీ టైమింగ్స్‌ను పొడిగించుకోవాలని మంత్రి ఆదేశించారు. అన్నిరకాల మెడిసిన్స్, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్స్, టెస్టింగ్ కిట్స్ సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఇన్‌పేషెంట్లు, అవుట్ పేషెంట్లకు అవసరమైన అన్ని టెస్టులు హాస్పిటల్స్‌లోనే చేయాలన్నారు. టీడయాగ్నస్టిక్ సెంటర్లపై పర్యవేక్షణ పెంచాలని, అన్ని రకాల టెస్టులు చేయడంతోపాటు, అదేరోజు పేషెంట్లకు రిపోర్టులు అందజేయాలన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో సానిటేషన్, డైట్ నిర్వాహణ సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హాస్పిటళ్లలో తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్‌లో వార్డులు, వాష్‌రూమ్‌లు పరిశుభ్రంగా లేకపోయినా, పేషెంట్లకు అందించే ఆహారంలో నాణ్యత లోపించినా హాస్పిటల్ సూపరింటెండెంట్, ఆర్ఎంవోలు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటళ్లలో జిల్లా, రాష్ట్రస్థాయి ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలన్నారు. ప్రైవేటు హాస్పిటళ్లపై నిఘా పెంచాలని, డెంగీ, ప్లేట్‌లెట్స్ పేరిట ప్రజలను దోచుకునే ప్రయత్నం చేస్తే, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిల్లులు అధికంగా వేసే హాస్పిటళ్లపై నిబంధనల ప్రకారం వ్యవహరించి, పేషెంట్లను దోచుకోకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయని, ఈ క్రమంలో రైతులు ఎక్కువ సమయం పొలాల్లోనే గడుపుతారని.. ఈ క్రమంలో పాము, తేలు కాటుకు గురయ్యే ప్రమాదం ఉంటుందని మంత్రి హెచ్చరించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ నుంచి టీచింగ్ హాస్పిటల్ వరకూ అన్ని హాస్పిటళ్లలో పాము, తేలు కాటు పేషెంట్లకు ట్రీట్‌మెంట్ అందించేందుకు అవసరమైన మెడిసిన్, ఇంజెక్షన్లు అందుబాటులోకి ఉంచుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో నివసిస్తూ.. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరలో ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలని మంత్రి సూచించారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భారీ వర్షాలు, గాలుల వల్ల విద్యుత్ అంతరాయం తలెత్తే ప్రమాదం ఉన్నందున, హాస్పిటళ్లలోని జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు ఇంట్లోనే ఫ్రెష్‌గా వండుకుని తినండి.. ప్రజలకు మంత్రి విజ్ఞప్తి మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో దగ్గు, జలుబు, జ్వరం, డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇంట్లోనే తాజాగా వండిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో హోటల్స్‌లో ఆహారం తినాల్సి వస్తే, శుభ్రత పాటించే హోటల్స్‌నే ఎంచుకోవాలని సూచించారు. మంత్రి ఆదేశాలతో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్రరెడ్డి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవింద్ర నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు తదితరులు జిల్లాల్లో పర్యటించనున్నారు.

# మెరీడియన్ పాఠశాలలో ఘనంగా ఇంపల్స్ 2025 ప్రారంభం

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 24:** కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ ఐదవ ఫేసులోని మెరీడియన్ పాఠశాలలో ఇంపల్స్ 2025 పేరిట ఘనంగా కార్యక్రమం ప్రారంభమైంది. గ్లోబల్ విలేజ్ సిటిజెన్ ఆఫ్ ది వరల్డ్ అనే థీమ్‌తో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ పోటీలలో 45 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. ఇంపల్స్ లో భాగంగా శుక్రవారం ఆటల పోటీలతో పాటు సామాజిక అంశాలపై విద్యార్థులు చర్చించనున్నారు. ఈనెల 25 నుండి మూడు రోజులపాటు జరగనున్న ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను న్యాయమూర్తులు ఎంపిక చేసి తమ పాఠశాల తరఫున బహుమతులను అందిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.



నవభూమి


## విద్యార్థి దశమించే నాయకత్వ లక్షణాలు సమాజం పట్ల బాధ్యత అలవర్చుకోవాలి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 24** : విద్యార్థులు విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల బాధ్యత అలవర్చుకోవాలని మేడ్చల్ జోన్ ట్రాఫిక్ పోలీస్ ఏసిపి వెంకట్ రెడ్డి, అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అల్వాల్ పట్టణ పరిధి లయోలా అకాడమీ జూనియర్ కళాశాలలో జరిగిన స్టూడెంట్స్ ఇన్వెస్టర్ సెర్మని 2025-26 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి ఫాదర్ డాక్టర్ ఫ్రాన్సిస్ గ్జేవీయర్, కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో లయోలా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విజయ్ కుమార్ ఎంపికైన విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జగదీష్, దీపారాజ్, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన దినోత్సవం: మెట్టు కానీ గూడెంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసిన పాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్



**కుత్బుల్లాపూర్ - జూలై 24:**(నవభూమి ప్రతినిధి)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మెట్టుకాని గూడెంలో పిల్లలకు పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగిందిఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ చిన్న చౌదరి శివ నాయక్ గోపాల్ మహిళా నాయకులు రాజాబాయ్ గారు ఫర్జన బేగం గారు తదితర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్ - జూలై 24:**(నవభూమి ప్రతినిధి)ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు.

### రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో

# ఆర్ అండ్ బి అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఉంటూ క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకోవాలి
- కల్వర్టులు,బ్రిడ్జిలు,నిర్మాణంలో ఉన్న రోడ్ల వద్ద రెగ్యులర్ చెకప్ చేయాలి
- పొంగిపొర్లే వాగులపై ఉన్న బ్రిడ్జిలను తరచూ పరిశీలించాలి
- వరద వల్ల కోతకు గురైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన వెంటనే పునరుద్ధరించాలి
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 24:** గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. సూపరిండెంట్ ఇంజనీర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లోనే అందుబాటులో ఉంటూ క్షేత్ర స్థాయిలో ఈ.ఈ,డి.ఈ,ఏ.ఈ లను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ప్రతి నాలుగు,ఐదు గంటలకు ఒకసారి ఆయా ఏరియాల్లో పరిస్థితులపై సమీక్ష చేసుకోవాలనీ ఆదేశించారు. హైదరాబాద్ నుండి ఈఎన్సీ,సి.ఈ లు మానిటరింగ్ చేస్తూ తనకు అప్డేట్ ఇవ్వాలన్నారు. కల్వర్టులు,బ్రిడ్జ లు,నిర్మాణంలో ఉన్న రోడ్ల వద్ద రెగ్యులర్ చెకప్ చేయాలనీ,పొంగిపొర్లే వాగుల పై ఉన్న బ్రిడ్జిలను తరచూ పరిశీలించాలని సూచించారు. వరద వల్ల కోతకు గురైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన వెంటనే పునరుద్ధరించేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎలక్ట్రిసిటీ,రెవెన్యూ,ఇరిగేషన్,పోలీస్,పంచాయతీ రాజ్ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ఫీల్డ్ లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పరిష్కరించుకోవాలని అన్నారు. బలమైన ఈదురు గాలితో వచ్చే వానల వల్ల రోడ్లను అనుకోని ఉన్న ఎలక్ట్రిక్ పోల్స్..రోడ్ల మీదుగా వెళ్లే హైటెన్షన్ వైర్లు వల్ల కూడా ప్రమాదం ఏర్పడే ఆస్కారం ఉన్నదని,ఎక్కడైనా అట్లాంటివి ఉంటే ముందుగానే గుర్తించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. నదులు, వాగుల వెంట,చెరువు కట్ట ల కింద ఉన్న రోడ్లు ఊహించని భారీ వరద ప్రవాహానికి దెబ్బతినే అవకాశం ఉంటుందని ఇరిగేషన్ అధికారులతో టచ్ లో ఉంటూ వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ.. రోడ్ల పై రాకపోకలకు ఇబ్బంది లేకుండా అదేవిధంగా రోడ్లపై ప్రయాణించే వారిని అప్రమత్తం చేయాలన్నారు. పోలీస్ యంత్రాంగం సహకారంతో ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని,అత్యవసరం అయితేనే ప్రజలు రోడ్ల పైకి రావాలని కోరారు. వరదలకు రోడ్డు పాడైతే ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా తిరిగి వెంటనే రీస్టోర్ చేస్తాం.. ప్రజలు కూడా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఆర్ అండ్ బి అధికారి ఫీల్డ్ లో ఖచ్చితంగా ఉండాలనీ అత్యవసరం అయితే తప్పా సెలవు పై వెళ్లొద్దని మంత్రి స్పష్టం చేశారు.

### 55వ స్నాతకోత్సవంలో 519 మంది

# యూజీ పిజి పిహెచ్డి విద్యార్థులకు పట్టాల ప్రధానం

**స్నాతకోత్సవం హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 24:** 55వ స్నాతకోత్సవంలో 519 మంది యూజీ పిజి పిహెచ్డి విద్యార్థులకు పట్టాల ప్రధానం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం ఆగస్టు 2వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో 519 మంది యూజీ పీజీ పిహెచ్డి, విద్యార్థులు పట్టాలు అందుకోనున్నారని ప్రకటించారు.

రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించనున్న ఈ 55వ స్నాతకోత్సవంలో భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాట్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నారని రిజిస్ట్రార్ వివరించారు. రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి శ్రీ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన ఈ స్నాతకోత్సవం జరగనుందని వివరించారు. ఈ 55వ స్నాతకోత్సవంలో 322 మంది మహిళలు, 197 మంది పురుషులు పట్టాలు అందుకోనున్నారని వారిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన 9 మంది,పి జి పి హెచ్ డివిద్యార్థులకు బంగారు పతకాలు అందజేయనున్నామని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

అలాగే ఇద్దరు పీహెచ్డీ విద్యార్థులకు 25 వేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేస్తారు. వీరితోపాటు 20 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కూడా బంగారు పతకాలను ఈ 55వ స్నాతకోత్సవంలో అందజేయనున్నామని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

55వ స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు స్నాతకోత్సవంలో పాటించవలసిన సూచనలు, అడ్మిట్ కార్డు, డ్రెస్ కోడ్ వివరాలను విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో చూడవచ్చని రిజిస్ట్రార్ వివరించారు.










## 5 గురు ప్రాణాలు కాపాడిన అధికారులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 24:**–చింతకాని మండలం చిన్న మండవ మున్నేరు వరదలో చిక్కున్న 5 మంది... కుల గణన సర్వే ప్రెసెంటేషన్ పని పై ఢిల్లీలో ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో వెంటనే రంగంలోకి దిగిన ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులు ... ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో వెంటనే స్పందించిన రెవిన్యూ,పోలీస్ అధికారులు....రంగం లోకి దిగిన ఎన్ డి ఆర్ ఎస్ బృందాలు గేదెలు మేపుకునేదుకు వెళ్లి అకస్మాత్తుగా పెరిగిన వరదలో చిక్కున్న వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన ఎన్ డి ఆర్ ఎస్ సభ్యులు... ఐదుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరడంతో ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు... అత్యంత ముఖ్యమైన పనిలో ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పర్యవేక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు









## మల్కాజిగిరి సర్కిల్‌ను చెత్త రహితంగా చేయడమే ధ్యేయం

- నూతన డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా
- స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్లకు దిశా నిర్దేశం
- ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాలి
- చెత్త ఇచ్చే ఇంటికి గ్రీన్ మార్క్,చెత్త ఇవ్వని ఇంటికి రెడ్ మార్క్ గుర్తులు పెట్టండి





**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి:**–మల్కాజిగిరి సర్కిల్ ప్రాంతాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా స్పష్టం చేశారు. మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో శానిటేషన్ జవాన్ ,ఎస్ఎఫ్ఏ , స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్ల తో పారిశుద్ధ్య సమస్యపై సుదీర్ఘమైన సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా మాట్లాడుతూ సర్కిల్ లోని 210 స్వచ్ఛ ఆటో ట్రిప్పర్లు ద్వారా ఇంటింటి చెత్త సేకరణ చేపడుతున్నప్పటికీ ఇంకా వివిధ ప్రాంతాలలో హాట్ స్పాట్స్, (అనాథరైజ్డ్ చిన్న చిన్న చెత్త ప్రాంతాలు), జీవీపీస్ ( బహిరంగ చెత్త ప్రాంతాలు) అధికంగా కనిపించటం బాధకరమన్నారు.ఇందుకు ప్రధాన కారణం స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్లు ఇంటింటి చెత్త సేకరణలో విఫలం అవుతున్నట్లు నూతన డిప్యూటీ కమిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని జాతీయ సుల్తానా హెచ్చరించారు. ఇకనుంచి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో చెత్త సేకరించి వారిని ఏ బి సి గ్రూపులుగా విభజిస్తున్నట్లు పేర్కొన్నారు.ఏ–అంటే నిత్యం వచ్చేవారు బి–అంటే రోజు తప్పి రోజు వచ్చేవారు సి– అంటే ఎక్కువగా గైర్హాజర్ నిర్లక్ష్యంగా వ్యవహరించేవారు. ఇకనుండి మన సర్కిల్లో సి–కేటగిరి అనేవారు ఉండరాదని అన్నారు . స్వచ్ఛతో టిప్పర్ డ్రైవర్స్ చేత జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు ఇంటింటి చెత్త ఇచ్చేవారు – ఇవ్వని వారు అని తేడాతో చెత్త ఇచ్చే ఇంటి వారికి ఆకుపచ్చ రంగుతో మార్కింగ్ చేయటం, చెత్త ఇవ్వని వారి ఇంటిని గుర్తించి ఎరుపు రంగుతో మార్కింగ్ నిర్వహించాలని ఆదేశించారు . ప్రతి టిప్పర్ డ్రైవర్ ఈ రోజు నుండి తన పరిధిలోని ప్రతి ఇంటికి ఎరుపు మరియు ఆకుపచ్చ రంగులతో మార్కులు వేసి చెత్త ఇవ్వని వారిని గుర్తించి అట్టివారికి అవగాహన కల్పించాలని ఈ పద్ధతి ద్వారా ప్రతి స్వచ్ఛ డ్రైవర్ క్రింద ఎన్ని నివాసాలు ఉన్నవి ? ఎంతమంది చెత్త ఇవ్వని వారు ఉన్నారు అని తెలుస్తుందని చెత్త ఇవ్వని వారి పై వివిధ పద్ధతుల ద్వారా చర్యలు తీసుకొంటామని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు. జీవి పీస్ బహిరంగంగా చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి అంటే ఆ ప్రాంతంలోని స్వచ్ఛ టిప్పర్ సరిగా విధులు నిర్వహించుటలేదని స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. అందుకు పూర్తి బాధ్యత స్వచ్ ఆటో టిప్పర్ డ్రైవర్ల దేనిని అన్నారు. ప్రాంతంలో జీవి పీస్ ఉండరాదని డ్రైవర్లను ఆదేశించారు. అదేవిధంగా రాబోయే రోజులలో స్విచ్ ఆటో టిప్పర్ డైవర్ కు హెల్పర్కు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపినారు. ఎస్ఎఫ్ఐ శాలరీ జవాన్ తమ పరిధిలోని స్వచ్ఛ టిప్పర్ డ్రైవర్లను ఇంటింటి ఎరుపు రంగు మార్పు పనుల పనితీరును పర్యవేక్షించాలని కోరారు .నిర్లక్ష్యం చేసేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపినారు. కార్యక్రమంలో ఫేకోమత్ సంస్థ శ్రీమతి మేధా, జ్యోతి మాట్లాడుతూ డ్రైవర్ లకు పలు సూచనలు చేసినారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేపట్టాలి. ప్రతి ఇంటికి ఇవ్వని వారిని గుర్తించి ఇంటికి ఎరుపు రంగుతో మార్కు వేయవలెను చీరోజుకు 10 ఇండ్లకు ఎర్ర రంగు మార్క్ వేయవలెను 100% చెత్త సేకరణ నిర్వహించవలెను ఇచ్చేవారికి ఆకుపచ్చ మార్కు ఇవ్వని వారికి ఎరుపు రంగులతో మార్కు వేయవలెను ఇంటికి ఇంటికి మధ్య ఖాళీ ప్రదేశాల్లో ఫ్లాట్లు ఉన్నట్లయితే అట్టి వాటికి కూడా నెంబర్ అలాట్మెంట్ చేయాలి కార్యక్రమంలో సర్కిల్ ఉపవైద్యాధికారిని డాక్టర్ కే. మంజుల, ఫేం కోమత్ సంస్థ సభ్యులు శ్రీమతి మేధా , జ్యోతి, శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్ శాలరీ జవాన్ ఎస్ ఎఫ్ ఏ టిప్పర్ డ్రైవర్లు పాల్గొన్నారు

## ప్రభుత్వ కార్యక్రమాలకు చేయూత





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 24:**–ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి అని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి.ప్రియాంక అన్నారు. గురువారం నాంపల్లి మీడియా అకాడమీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అవసరమైన సౌకర్యాలను అందించడంలో మీడియా అకాడమీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అకాడమీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని ఆమె అన్నారు. పాత రోజుల్లో వార్తలను అందించే పద్ధతి చాలా కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వార్తల సమాచారం అందరికీ సెకన్లలో చేరుతుందని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని ఆమె అన్నారు. ఈ సమాజంలో ఏమి జరిగిందో ప్రజలకు నిజచిగా నిక్కచ్చితంగా, నిజాయితీగా తెలియజేయాలని, మీరు అందించే సమాచారం ఆధారంగానే ప్రజలు విషయాలు తెలుసుకుంటారని ఆమె అన్నారు. అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించడం, వారికి సహాయం చేయడం వల్ల చాలా మంది పిల్లల చదువుకు గొప్ప ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని, వారికి సంబంధించిన బీమా పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విధుల్లో ఉండి ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని వారికి ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రభుత్వం అనేక ఇతర సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. ఈ సమావేశాన్ని నిర్వహించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల ప్రమాదాలకు గురై పని చేయలేని 180 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు అకాడమీ రూ. 3 వేల పెన్షన్ అందిస్తుందని చెప్పారు. వారి పిల్లల ఎల్‌కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకు అవసరమైన ఫీజులను అకాడమీ చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈ అకాడమీ ద్వారా ఎడిటర్లు, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు, 4 జిల్లాల్లో శిక్షణ తరగతులు , సెమినార్ లు నిర్వహించామని అన్నారు. నిర్వహిస్తున్నారు. మరో మూడు రోజుల్లో, నైపుణ్యం కలిగిన జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి మరికొన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ రోజు ప్రసంగాలలో దిశ ఎడిటర్ మార్కండేయ వార్తలు, కథనాలపై సంక్షిప్త ప్రజెంటేషన్లు ఇచ్చారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద రెడ్డి క్రైమ్ న్యూస్ పై, 99 టీవీ చీఫ్ ఎడిటర్ బాలనారాయణ శిక్షణా తరగతులలో డిజిటల్ మీడియాపై ప్రసంగించారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా డి ఆర్ డి ఎ పిడి శ్రీలత పాల్గొని డి ఆర్ డి ఎ విధానాలను, సెర్ఫ్ ద్వారా మహిళలకు అందించే వడ్డీ లేని రుణాలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లను అందజేశారు. మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా ప్రజా సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం పాల్గొన్నారు.

## యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ టౌక్ అల్ మార్రీ హైదరాబాద్‌కు రాక

**తెలంగాణ క్రీడా శాఖ దుర్గం చెరువు వద్ద పార్కు ఏర్పాటుచేసిన 5కె పరుగులో తెలంగాణ క్రీడా సంస్థ అధికారులతో కలిసి పాల్గొన్న యూఏఇ మంత్రి**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 24:** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌ను ఆతిథ్యానికి ప్రసిద్ధిగాంచిన నగరంగా అభివర్ణించారు., తెలంగాణ క్రీడా శాఖ రాష్ట్రంలో వివిధ క్రీడా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా సంస్థ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోని బాలాదేవి, ఐఎఫ్ఎస్, పారాలింపియన్ దీప్తి జీవన్ జీ, ఆసియా అథ్లెటిక్స్ స్వర్ణ పతక విజేత నందిని అగసరా మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.









## రాజ్ బొల్లారంలో వనమహోత్సవం



**మేడ్చల్- జూలై 24:(నవభూమి ప్రతినిధి)**ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం వార్డు పరిధిలో 100రోజుల ప్రణాళిక లో భాగంగా వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని పలుచోట మునిసిపల్ సిబ్బంది, కార్మికులు, నాయకులు అందరూ ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. గ్రామ సెక్రెటరీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని యువకులు, ప్రజలందరి ప్రోత్సాహంతో వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# ఇంగ్లీష్ హిందీ వ్యాప్తి కోసం బిఎన్ఆర్ ట్రస్ట్ కృషి







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 24:** బిఎన్నార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందీ ఇంగ్లీష్ వ్యాప్తి కోసం కృషి చేయడం జరుగుతుందని బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామ్మోహన్ చెప్పారు గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం తమ ట్రస్టు అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు శామీర్పేట ఏరియాలో మల్కాజిగిరి జిల్లాలో ఎక్కువగా తమ సేవా కార్యక్రమాలు ప్రవేట్ స్కూల్స్ లోనూ ప్రభుత్వ పాఠశాలలోనూ ఇంగ్లీష్ హిందీ వ్యాప్తి కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఉచితంగా 3500 తీసుకుని ఇంగ్లీష్ టీచింగ్ బుక్కును విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ బుక్ అనువాదకుడు శర్మ మాట్లాడుతూ ఈ పుస్తకానికి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు వస్తుందని ఆయన తెలిపారు ఎయిర్పోర్టులో పనిచేసి పదవీ విరమణ చేసిన తర్వాత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు తన పుస్తకానికి స్పీడన్లు చాలా గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు విద్య ప్రాముఖ్యత గురించి ట్రస్ట్ సభ్యుడు విటల్ రెడ్డి వివరించారు

# మేడ్చల్‌లో కల్తీ నూనె విక్రయాలు

- పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు
- కల్తీ నూనెతో ప్రజలకు ఇబ్బందులు
- మేడ్చల్ మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు పట్టుబడ్డ కల్తీ నూనె వాహనం
- కల్తీ నూనె అమ్ముతున్న దుకాణం సీజ్



**మేడ్చల్- జూలై 24:(నవభూమి ప్రతినిధి)**మనం నిత్యం తినే ఆహారంలో వాడే వంట నూనెలు కల్తీ. ఏది చూసిన కల్తీయే. ప్రజల ఆరోగ్యాలు ఏమైనా సరే కల్తీ దందా సాగడమే ముఖ్యమన్న ఉద్దేశంతో కేటుగాళ్ళు బరితెగిస్తున్నారు. ఉదయంలేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు తినే ఆహారంలో వినియోగించే వంట నూనెలను కూడా కేటగాళ్లు వదలడం లేదు. మేడ్చల్ పట్టణం కేవీఆర్ లో కొందరు ఒక ముఠాగా ఏర్పడి వంట నూనెలను కల్తీ చేస్తూ ప్రజలఆరోగ్యాలతోచెలగాటమాడుతున్నారు. తక్కువ ధరకు దొరికే నూనెను తీసుకొచ్చి అధిక ధరలో దొరికే నూనెలో కలిపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ దందా ను గత కొంతకాలంగా సాగుతున్న ముఠా ను ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టుకోలేకపోయారు. దీంతో ఈ దందాను గత కొంతకాలంగా యదేచ్ఛగా సాగిస్తూ వచ్చారు. మేడ్చల్ మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కు వచ్చిన వచ్చిన పక్క సమాచారంతో కల్తీ నూనె విక్రయిస్తున్న వారిపై దాడి చేసి అక్రమంగా తరలిస్తున్న కల్తీ నూనె వాహనాన్ని పట్టుకొని మేడ్చల్ మున్సిపల్ కార్యాలయానికి తరలించి దుకాణాన్ని సీజ్ చేశారు.ఎందుకంత నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా కల్తీ నూనె అమ్ముతున్న విషయం ఫుడ్ సేఫ్టీ అధికారులకు తెలవకపోవడం శోచనీయమని ప్రజల ఆరోపిస్తున్నారు.




మేడ్చల్ లో జోరుగా కల్తీ విక్రయాలు సాగుతున్న ఏ ఒక్క దగ్గర ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసిన సందర్భాలు లేవని, అసలు మేడ్చల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మేడ్చల్ పట్టణంలో పలు చికెన్ సెంటర్ లపై మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించగా కుళ్లిపోయిన చికెన్ బయటపడ్డ విషయం విధితమే. అప్పుడు కూడా మున్సిపల్ అధికారులే దాడులు చేశారని, ఫుడ్ సేఫ్టీ అధికారులు కనిపించలేదని విమర్శలు వచ్చాయి. ప్రతినెల జీతాలు తీసుకుంటున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు కల్తీ విక్రయాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇకనైనా కల్తీ విక్రయాలపై నిఘా ఉంచాలని ఫుడ్ సేఫ్టీ అధికారం స్థానికులు కోరుతున్నారు.

# కల్తీ కల్లు మళ్లీ ఇంకొకరిని బలి తీసుకుంది

- 11కి చేరిన మృతుల సంఖ్య...అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న స్థానికులు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 24 :** కల్తీ కల్లు తాజాగా ఇంకొకరిని బలి తీసుకుంది. కూకట్ పల్లి ఇంద్రహిల్స్‌కు చెందిన రాపిడో బైక్ డ్రైవర్ ఆదేపు విజయ్‌కుమార్ (35) గురువారం తెల్లవారుజామున నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో కల్తీ కల్లు కారణంగా మృతుల సంఖ్య ఇప్పటివరకు 11కి చేరింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, విజయ్‌కుమార్ ఈ నెల 6న రాత్రి 9 గంటల సమయంలో సాయి చరణ్ కాలనీలోని కల్లు కాంపౌండ్‌లో మద్యం సేవించాడు. అనంతరం తీవ్రమైన వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా జూలై 7న కేపీహెచ్‌బీలోని ప్రైవేట్ ఆసుపత్రికి, ఆపై పరిస్థితి విషమించడంతో గాంధీ హాస్పిటల్ కు తరలించారు. మెరుగైన చికిత్స కోసం జూలై 9న నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా... వైద్యులు ప్రాణాలను కాపాడలేకపోయారు.తీవ్ర ఆరోపణలు.. నిర్లక్ష్యమే కారణం : తన భర్త మృతికి కల్తీ కల్లే కారణమని భార్య ప్రసన్న పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో మళ్లీ కల్తీ కల్లు కల్లోలం రేపుతోంది. గతంలో అదే రకమైన మద్యం సేవించి మరణించిన వారి సంఖ్య ఇప్పటికే 10 చేరగా, తాజా మృతితో సంఖ్య 11కి చేరింది. ఈ సంఘటనలపై ఇంకా త్వరగా స్పందించని అధికార యంత్రాంగంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఒక్కొక్కరుగా ప్రాణాలు పోతున్నా, కల్తీ కల్లు సరఫరా వెనుక ఉన్న మాఫియా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని స్థానికులు ఆరోపించారు. కాలనీల్లో కల్లు కాంపౌండ్లు అనుమతి లేకుండా నడుస్తుండడం, రైడ్‌లు, తనిఖీలు చేపట్టకపోవటమే ఈ మరణాలకు కారణమన్నారు.



# జేఎన్‌టీయూహెచ్‌లో ప్రతీ శనివారం హ్యాండ్లూమ్ డే



కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 24:-దేశీయ చేనేత కళను ప్రోత్సహించడానికి, నేత కార్మికులకు మద్దతుగా ప్రతి శనివారం హ్యాండ్లూమ్ డే గా పాటించాలని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) నిర్ణయించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శనివారం విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది భారతీయ చేనేత వస్త్రాలను ధరించి విశ్వవిద్యాలయానికి రావాలని సూచించారు. ఈ చొరవ చేనేత ఉత్పత్తులు, భారతదేశ గొప్ప వస్త్ర సంస్కృతి పట్ల అవగాహన పెంచడానికి ఉద్దేశించబడింది. చేనేత వస్త్రాలు పర్యావరణ అనుకూలమైనవి, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించేవి అని విశ్వవిద్యాలయం తెలియజేసింది. యూనివర్సిటీలోని అన్ని కాన్స్టిట్యుయెంట్ కాలేజీలు, హెడ్స్ ఆఫ్ యూనిట్లతో పాటు అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డైరెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించాలని కోరారు. అలాగే, బోధన, బోధనేతర సిబ్బంది, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది కూడా ఇందులో పాలుపంచుకోవాలని సూచించారు. చేనేత సంస్కృతి, వారసత్వాన్ని పరిరక్షించడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని యూనివర్సిటీ రిజిస్ట్రార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాధిపతులకు, కళాశాల ప్రిన్సిపాల్స్‌కు, ఇతర అధికారులకు సూచించారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీలు వద్దిరాజు,బండి,దీవకొండలు





హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 24:-భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు కలిసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు,పార్థసారథి రెడ్డిలు ఢిల్లీ నుంచి గురువారం రాత్రి హైదరాబాద్ చేరుకుని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

# పాల్వంచలో ఘనంగా కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు

పాల్వంచ జులై 24 నవభూమి ప్రతినిధి: బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా పాల్వంచ మండలం జగన్నాధపురం లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి అధ్యక్షతన కేటీఆర్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశాలు ప్రారంభం

## ■ విద్యా సమానత్వం, నాణ్యత ఆధారిత సంస్కరణలపై ఉపకులపతి ఆవిష్కరణ



కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 24: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ పరిధిలోని పది అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలల కోసం రెండు రోజుల పాటు జరగనున్న బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశాలు ఈరోజు విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలోని గోల్డెన్ జూబిలీ హాల్ లో ప్రారంభమయ్యాయి. ఆర్25 విద్యా నియమావళి రూపకల్పన, కొత్త పాఠ్యప్రణాళిక రూపొందించడం ఈ సమావేశాల ప్రధాన అజెండాగా ఉంది. కార్యక్రమం ప్రారంభంలో జేఎన్టీయూహెచ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. జి. వెంకట నర్సింహా రెడ్డి స్వాగతం పలికారు. విద్యార్థుల భవిష్యత్తుకు పాఠ్యప్రణాళిక ఎంతో కీలకమని ఆయన అన్నారు. అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్, సీనియర్ ప్రొఫెసర్ డా. వి. కామాక్షి ప్రసాద్ ఆర్25 విద్యా నియమావళిపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ పాఠ్యప్రణాళికలు ఎన్ ఈ పి 2020 మార్గదర్శకాలకు అనుగుణంగా, పరిశ్రమ అవసరాలు, సాంకేతిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూపొందించినట్లు వివరించారు. జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లోని కళాశాలల ప్రత్యేక అవసరాలను గుర్తించి, మల్టీడిసిప్లినరీ (అంతర్ విభాగాల) దృష్టితో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అకడమిక్ సంస్కరణల్లో అధ్యాపకుల కృషిని కొనియాడారు. జేఎన్టీయూహెచ్ రెక్టార్ డా. కె. విజయ కుమార్ రెడ్డి, ఔట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ విధానాన్ని అందరూ పాటించాలని సూచించారు. సిలబస్ రూపకల్పనలో పరిశోధన, ఆవిష్కరణ, విద్యా వనరుల లభ్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఉపకులపతి ముఖ్యోపన్యాసం: విద్యార్థులకు ఏకరూప అకడమిక్ నిర్మాణం జేఎన్టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి తన ముఖ్యోపన్యాసంలో మాట్లాడుతూ...అన్ని అనుబంధ కళాశాలల్లో విద్యార్థులకు సమానమైన సిలబస్, పరీక్షా విధానం, అకడమిక్ క్యాలెండర్ ఉండేలా ఒక ఏకీకృత విద్యా నిర్మాణం తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యార్థి ఎక్కడ చదువుతున్నాడన్నది కంటే, అతనికి లభించే అకడమిక్ అనుభవం ఒకటే అయి ఉండాలన్నారు. ఇది న్యాయమైన అవకాశాలను కల్పిస్తుందన్నారు. పరిపాలనా భారాన్ని తగ్గిస్తుందని వీసీ పేర్కొన్నారు.అదేవిధంగా ఆర్25లో కీలక ప్రతిపాదనలు చేశారు. అమితమైన సిలబస్‌కు బదులుగా, బోధనకు సాధ్యమైన, నాణ్యమైన అంశాలనే చేర్చాలని స్పష్టం చేశారు. గణితం, ఫిజిక్స్ వంటి ప్రాథమిక సబ్జెక్టులపై పట్టు ఉండేలా సిలబస్ రూపొందించాలన్నారు. వాటిపై ఆధారపడి ఆధునిక టెక్నాలజీలు ఏఐ, డేటా సైన్స్ నేర్పించాలని సూచించారు. అనంతరం ఈ సమావేశం లో కొన్ని ముఖ్య సూచనలను అధికారులు అందజేశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం ఇంజనీరింగ్ గురించి అవగాహన కలిగించే వీడియోల భాండాగారం తయారు చేయాలన్నారు. సీనియర్ ప్రొఫెసర్లు ప్రాథమిక సబ్జెక్టులకు బోధన చేయడం ద్వారా ఫ్యాకల్టీ కొరతను అధిగమించాలని సూచించారు. ల్యాబ్ పరికరాలు పని చేయకపోవడంపై విద్యార్థుల అభిప్రాయాన్ని (ఫీడ్‌బ్యాక్) దృష్టిలో ఉంచుకొని, తక్షణమే సమీక్షించాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఉపకులపతి విద్యార్థులు అమెరికాకే పరిమితం కాకుండా, జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో అవకాశాలు అన్వేషించాలని ప్రోత్సహించారు. జర్మనీలోనే లక్షలాది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణిత శాస్త్రాల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. విదేశీ భాషలు జర్మన్, జపనీస్ నేర్చుకుంటే, ప్రపంచవ్యాప్త ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని అనుబంధ కళాశాలల బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్లు, ప్రిన్సిపాల్లు, అధ్యాపకులు మరియు సిబ్బంది విశేషంగా హాజరై, ఆర్25 పాఠ్య ప్రణాళిక రూపకల్పనపై విస్తృతంగా చర్చించారు.

# కేటీఆర్ జన్మదిన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు బండారి ప్రకాశ్ గౌడ్



మేడ్చల్ - జూలై 24:(నవభూమి ప్రతినిధి)ఘట్కేసర్ మున్సిపాలిటీలో మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా ఘట్కేసర్ టౌన్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ . మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి తెలంగాణ అభివృద్ధి గురించి ఐటీ మరియు పరిశ్రమలు తెలంగాణలో స్థాపించడానికి కృషి చాలా ఉంది అని ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి రంగం అగ్రగామిగా నిలబడడానికి కారణం కేటీఆర్ అని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటి రంగాన్ని బస్తు పట్టించిన సంగతి మీ అందరికి తెలుసా అని మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని మళ్లీ ఐటి రంగాన్ని తెలంగాణ రాష్ట్రంలో పెద్ద మొత్తంలో స్థాపించడానికి కృషి చేస్తారని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. కేటీఆర్ సేవలు రాష్ట్రానికి కాక దేశాన్ని కూడా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్ సహకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి . పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం పాల సుధాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు. శ్రీమతి కొమ్మ గొని రమాదేవి మహిపాల్ గౌడ్ చందుపట్ల వెంకట రెడ్డి . బేతాళ నర్సింగ్ రావు గ. షేక్ జాంగిర్ బండారి ఆంజనేయులు గౌడ్ . మహిళా నాయకులు పైలా అందాలు రెడ్డి .నాయకులు పడేగం వెంకటేశ్వరరావు సయ్యద్ అబ్దుల్ అజీజ్ అను బాయ్ . బొట్టు కృపా నిధి సారా మురళి గౌడ్ . పల్లె విజయ్ గౌడ్ . ఎండి నజీర్ . ఎం ఏ ఖలీల్ . ఎర్రోళ్ల సత్యనారాయణ రోడ్డ యాదగిరి . మందాడి శ్రీనివాస్ రెడ్డి . రాధాకృష్ణారెడ్డి. కృష్ణారెడ్డి . నజీర్ . చందుపట్ల లక్ష్మారెడ్డి పొట్ల చెరువు శరత్ . లక్ష్మయ్య . అశోక్ గౌడ్ . యాదగిరి . శివ . మహిళా నాయకులు విమల . శశికళ . ప్రేమలత ఆసుపత్రి సూపరింటెంట్ అనురాధ .మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ యం డి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండిని కలిసిన చర్చి పాస్టర్ల సంఘం సభ్యులు

## ■ క్రిస్టియన్ మైనారిటీలకు పథకాలు అందేలా చర్యలకు వినతి



కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 24: కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన చర్చి పాస్టర్ల సంఘం సభ్యులు గురువారం టీ.పి.సి.సి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్‌ను మూసాపేట హేమదుర్గా భవన్ లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు, క్రిస్టియన్ మైనారిటీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముస్లింలతో పాటు క్రిస్టియన్ మైనారిటీలకు కూడా సమంగా అందేలా చర్యలు తీసుకోవాలని వారు రమేష్‌ను కోరారు. పాస్టర్ల ప్రతినిధులతో మాట్లాడిన రమేష్ వారి సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కారం కోసం తగినంత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో క్రిస్టియన్ సంఘాల నేతలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తానని తెలిపారు.

## మేడ్చల్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు.



**మేడ్చల్- జూలై 24:(నవభూమి ప్రతినిధి):**-బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను మేడ్చల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని జయశంకర్ సార్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అధికారంలోఉన్నా,లేకున్నాఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కేటీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ నవీన్ రెడ్డి, నాయకులు విష్ణుచారి, నిశిత, అరుణ, విఠల్, ప్రవీణ్. మహేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, నర్సింగ్ గౌడ్, మహ్మద్ లల్లు, సంజీవరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన



**మేడ్చల్- జూలై 24:(నవభూమి ప్రతినిధి)**గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో నూతనంగా ప్రారంభమైన లైఫ్స్పాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శివరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 300 మంది పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నట్టు లైఫ్స్పాన్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది, ఇందులో థైరాయిడ్ , యూరిక్ యాసిడ్, లిపిడ్ ప్రొఫైల్, బిపి షుగర్ వంటివి ఉచితంగా నిర్వహించినట్టు వారు తెలిపారు,ఈ సందర్భంగా లైఫ్స్పాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ కుమార్,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సురేష్ రాజు , మాట్లాడుతూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, అలాగే మున్సిపల్ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ అద్భుతంగా స్పందించారని అన్నారు, 300కు పైగా మంది ఈ ఉచిత వైద్య శిబిరంలోపాల్గొనిపరీక్షలునిర్వహి%శీ%చుకున్నారని, వారికి డాక్టర్లు సలహాలు సూచనలు అందించడం జరిగిందన్నారు,

## భారీ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్

**అన్నపురెడ్డిపల్లి జులై 24 నవభూమి:** మండలంలోని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుందని ఎస్సై చంద్రశేఖర్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసరం ఉంటే తప్ప వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి కట్టుబడి ఉంది: సమాచారం ప్రత్యేక కమిషనర్ ప్రియాంక







**హైదరాబాద్ - జూలై 24:(నవభూమి ప్రతినిధి)**ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి అని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని సమాచార ప్రత్యేక కమిషనర్ ప్రియాంక అన్నారు. గురువారం నాంపల్లి మీడియా అకాడమీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అవసరమైన సౌకర్యాలను అందించడంలో మీడియా అకాడమీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అకాడమీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని ఆమె అన్నారు. పాత రోజుల్లో వార్తలను అందించే పద్ధతి చాలా కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వార్తల సమాచారం అందరికీ సెకన్లలో చేరుతుందని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని ఆమె అన్నారు. ఈ సమాజంలో ఏమి జరిగిందో ప్రజలకు నిజంగా నిక్కచ్చితంగా, నిజాయితీగా తెలియజేయాలని, మీరు అందించే సమాచారం ఆధారంగానే ప్రజలు విషయాలు తెలుసుకుంటారని ఆమె అన్నారు.అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించడం, వారికి సహాయం చేయడం వల్ల చాలా మంది పిల్లల చదువుకు గొప్ప ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని, వారికి సంబంధించిన బీమా పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విధుల్లో ఉండి ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని వారికి ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రభుత్వం అనేక ఇతర సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రభుత్వం తన శాఖ ద్వారా జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తుందని ఆమె అన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులు అడిగినప్రశ్నలకుఆమెసమాధానమిచ్చారు.ఈ సమావేశాన్ని నిర్వహించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల ప్రమాదాలకు గురై పని చేయలేని 180 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు అకాడమీ రూ. 3 వేల పెన్షన్ అందిస్తుందని చెప్పారు. వారి పిల్లల ఎల్‌కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకు అవసరమైన ఫీజులను అకాడమీ చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈ అకాడమీ ద్వారా ఎడిటర్లు, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు, 4 జిల్లాల్లో శిక్షణ తరగతులు , సెమినార్ లు నిర్వహించామని అన్నారు. నిర్వహిస్తున్నారు. మరో మూడు రోజుల్లో, నైపుణ్యం కలిగిన జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి మరికొన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ రోజు ప్రసంగాలలో దిశ ఎడిటర్ మార్కండేయ వార్తలు, కథనాలపై సంక్షిప్త ప్రజెంటేషన్లు ఇచ్చారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద రెడ్డి క్రైమ్ న్యూస్ పై, మరియు 99టివి చీఫ్ ఎడిటర్ బాలనారాయణ శిక్షణా తరగతులలోడిజిటల్మీడియాపైప్రసంగించారు.సమావేశంలో రంగారెడ్డి జిల్లా డి ఆర్ డిఎ పిడి శ్రీలత పాల్గొని డిఆర్ డిఎ విధానాలను, సెర్ఫ్ ద్వారా మహిళలకు అందించే వడ్డీ లేని రుణాలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లను అందజేశారు.మీడియా అకాడమీకార్యదర్శిఎన్.వెంకటేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా ప్రజా సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం, టియుడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం.డి. సలీంపాషా, కార్యదర్శి ఎం. సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అలయ్ బలయ్ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు

■ బిజెపి నాయకులు మాధవరం కాంతారావు, గాయకుడు మిట్టపల్లి సురేందర్‌లు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 24** : మాధవరం కాంతారావు మిత్రమండలి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకుల నేతృత్వంలో ఈ నెల 26న ఓల్డ్ బోయిన్‌పల్లిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ దళిత ఉద్యమ నేత మందకృష్ణ మాదిగను ఘనంగా సన్మానించనున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ విషయాన్ని నిర్వాహకుల్లో ఒకరైన మాధవరం కాంతారావుతో పాటు, గాయకుడు, సాంస్కృతిక ఇంచార్జి మిట్టపల్లి సురేందర్ లు గురువారం వివేకానంద నగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా అన్ని వర్గాల హక్కుల కోసం నిరంతరంగా పోరాడుతున్న మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో గౌరవించిందన్నారు. ఇలాంటి పోరాటపటిమ గల నాయకుడిని మనమే ఆదరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

నవభూమి



# అనాధాశ్రమంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## పిల్లలతో కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు






**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 24:**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు గురువారం నయశ్రీ ఫౌండేషన్ అనాధాశ్రమం లోని పిల్లలతో కలిసి టిఫిన్ చేసి, కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలతో స్నేహంగా మాట్లాడిన సతీష్ రావు, వారికి బహుమతులు అందజేశారు. కేటిఆర్ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రజలకు అంకిత భావంగా పనిచేస్తున్న నేతగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాములు గౌడ్, కళ్యాణ్, జగదీష్, రాజు, అరవింద్, మున్నీర్, మాధవరెడ్డి, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్‌లో యువకుడి అనుమానాస్పద మృతి

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కూకట్ పల్లి పోలీసులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 24:**–మూసాపేట్ జనతానగర్‌లో గురువారం అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందడం కలకలం రేపింది. బానోతు మోహన్ (24), తండ్రి దేశ్య అనే వ్యక్తి జనతానగర్‌లోని గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నాడు. ఇతను మార్కెటింగ్ వృత్తి చేస్తూ మూసాపేట్‌లో నివాసం ఉంటున్నాడు.

స్వగ్రామం రంగారెడ్డి జిల్లాలోని అమంగల్. మోహన్ మృతిపై బంధువుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు కేసు నమోదు చేసుకున్న ఎస్.ఐ. గిరీష్ కుమార్ దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# గుల్మోహర్ పార్క్ జంక్షన్‌ను విస్తరించాలి

- ఎమ్మెల్యే గాంధీకి వెల్ఫేర్ అసోసియేషన్ వినతిపత్రం

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 24:** నల్లగండ్ల గుల్మోహర్ పార్క్ జంక్షన్ ను అభివృద్ధి చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్మోహర్ పార్క్ క్రాస్ రోడ్ జంక్షన్ ను విస్తరించాలని, ప్రత్యామ్నాయ డ్రైనేజీ పైపులైన్ వేయాలని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి వివరించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నల్లగండ్ల చౌరస్తాను విస్తరించాలని, కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, అవసరమున్న చోట యుజిడి పైప్ లైన్లు వేయాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే



గుల్మోహర్ పార్క్ కాలనీలో పర్యటిస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ వైస్ చైర్మన్ కెబివి సుబ్బారావు, గుల్మోహర్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ ఖాసీం, మాజీ వైస్ చైర్మన్ కెబివి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఎస్.ఆనంద్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.విల్సన్ ఉన్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో సంచలన బదిలీలు

- డీఏఏఏ, డీఏసీఏలను విలీనం చేసిన యూనివర్సిటీ
- డీఏసీఏ డైరెక్టర్ డాక్టర్ బి. రవీంద్ర రెడ్డిపై వేటు
- ఆరోపణల నేపథ్యంలో బదిలీ ?

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 23:**–జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. డీఏసీఏ డైరెక్టర్ డాక్టర్ బి. రవీంద్ర రెడ్డి పై వేటు పడింది. ఆయన పై పిర్యాదులు, ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సంచలన బదిలీలు జరిగినట్లు తెలిసింది. డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్ ఆడిట్ అండ్ అఫిలియేషన్స్ (డీఏఏఏ), డైరెక్టరేట్ ఆఫ్ అటానమస్ కాలేజ్ అఫైర్స్ (డీఏసీఏ)లను విలీనం చేస్తూ డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్ ఆడిట్ సెల్ గా విలీనం చేసింది. ఈ మార్పు 2021కి ముందే అమలులో ఉన్న విధానాన్ని తిరిగి తీసుకురావడమేనని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు డాక్టర్ ఎస్. తారకళ్యాణి (ప్రొఫెసర్, ఈఈఈ)ని కొత్తగా ఏర్పాటు చేసిన అకడమిక్ ఆడిట్ సెల్‌కి డైరెక్టర్‌గా నియమించారు. డాక్టర్ బి. రవీంద్ర రెడ్డి (ప్రొఫెసర్, మ్యాథమెటిక్స్)ను ప్రస్తుతం నిర్వహిస్తున్న డీఏసీఏ డైరెక్టర్ పదవి నుండి తప్పిస్తూ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, హైదరాబాద్‌లోని గణిత విభాగానికి బదిలీ చేశారు. ఈ బదిలీలు తక్షణం అమలులోకి వస్తాయని అధికారులు తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు. పరిపాలనలో సమర్థత, పారదర్శకత పెంపుతో పాటు విద్యాసంస్థల నాణ్యతాపరమైన పర్యవేక్షణ లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు విశ్వవిద్యాలయం పేర్కొంది. రోపణల నేపథ్యంలో బదిలీ? ఇదిలా ఉండగా, డాక్టర్ బి. రవీంద్ర రెడ్డిపై విద్యార్థి సంఘాలు పలుమార్లు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు పిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయనను డైరెక్టర్ పదవి నుండి తప్పించినట్టు వర్సిటీ వర్గీయ సమాచారం. అయితే ఈ విషయంలో అధికారికంగా యూనివర్సిటీ మాత్రం ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. పాఠాలు చెప్పేందుకే ప్రొఫెసర్ ఉద్యోగం రాజకీయాలకు కాదు! లక్షల రూపాయల జీతాలు ఇచ్చి యూనివర్సిటీ ప్రొఫెసర్ ఉద్యోగం ఇచ్చింది పాఠాలు చెప్పేందుకు గానీ, రాజకీయాలు చేయడానికి కాదని, అవినీతి, అక్రమాలకు పాల్పడే వారికి ఇది బుద్ధి చెప్పే యూనివర్సిటీ తీసుకున్న చర్యను ఆయన స్వాగతించారు. విద్యా సంస్థల పరిపాలనలో పారదర్శకత పాలన ఉండాలన్నదే తమ ఆకాంక్ష తెలిపారు.

# సామాన్యులందరికీ అందుబాటులో వైద్యం

- షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కె శివరామకృష్ణ

**కుత్బుల్లాపూర్ - జూలై 24:**(నవభూమి ప్రతినిధి)లాభాపేక్ష లేకుండా సామాన్యులందరికీ అదుబాటైన ధరలలోనే వైద్యాన్ని అందించడమే షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండేషన్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కె శివరామకృష్ణ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న మెడిసిటీ ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అనుబంధ హాస్పిటల్ మెడిసిటీ హాస్పిటల్ లో పేద వారికి పలు ఉచిత చికిత్సలు అందించడం ఈ లక్ష్యంలో భాగమని పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించే దిశలో రాబోయే రోజులలో ఉచిత శస్త్ర చికత్సలు నిర్వహించడమే కాకుండా అవసరమైన వారికి ఉచితంగా లేదా తక్కువ ధరలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు, అవసరమైన వారికి కొంత మేర ఉచితంగా హాస్పిటల్ ఫార్మసీ ద్వారా మందులు కూడా అందిస్తున్నామని నేడు సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా చిట్ చాట్ కార్యక్రమంలో వివరించారు. షుమారు నలభై సంవత్సరాల ఫౌండేషన్ ప్రయాణంలో ఎన్నో మైలు రాళ్లు దాటామని అదే సమయంలో కొన్ని ఒడిదొడుకులు తప్ప లేదని వాటన్నింటినీ సరి చేసుకొంటూ సంస్థ వ్యవస్థాపకుల ఉద్దేశ్యాలను నెరవేర్చే దిశగా మరిన్ని చర్యలుతీసుకొంటామనిప్రకటించారు. మీడియా చిట్ చాట్ లో భాగంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు మెడికల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డా. సి గీత మాట్లాడుతూ హాస్పిటల్ లో పలు సూపర్ స్పెషాలిటీ సేవలను ప్రవేశ పెడుతున్నామని తెలిపారు. కార్డియాలజీ, ఆర్థోపిడిక్స్, న్యూరో, గ్యాస్ట్రో ఎంట్రాలజీ లాంటి విభాగాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. హాస్పిటల్ కు ఇటీవల ఆరోగ్య శ్రీ సేవలు అందించడానికి కూడా అనుమతి లభించిందని వెల్లడిస్తూ మేడ్చల్, శామీర్ పేట మండలాలలో ఆరోగ్య శ్రీ కార్డులు ఉన్న వారు సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అంతే గాకుండా



నెలకొల్పబడిందని అవసరమైన వారు చికిత్స తీసుకోవచ్చని తెలిపారు. హాస్పిటల్ లో నిపుణులైన సైకాలజిస్టులు, వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేకమైన డి అడిక్షన్ కేంద్రం కూడా ఉందని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మెడిసిటీ ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాళాశాల ప్రిన్సిపాల్ డా దేవేంద్ర సింగ్ నేగి మాట్లాడుతూ వైద్య కళాశాల ఆధ్వర్యంలో శామీర్ పేట మండలం అలియాబాద్ లో గ్రామీణ ఆరోగ్య కేంద్రం నిర్వహిస్తున్నామని అలానే మేడ్చల్ పట్టణంలోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటలో పట్టణ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి రోగులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాలలో రోజూ నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారని వారు రోగులను ప్రాథమిక పరీక్షలు చేసి అవసరమైతే హాస్పిటల్ కు తదుపరి పరీక్షలు, చికిత్స కోసం పంపుతారని వివరించారు. ఈ సదుపాయాలను కూడా శామీర్ పేట, మేడ్చల్ మండలాలలోని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. దీంతో పాటూ హాస్పిటల్ లో శిక్షణ పొందుతున్న వైద్యులు గ్రామాలను ప్రతి నెల సందర్శించి కుటుంభాలకు సంబంధించిన ఆరోగ్యాలను నిత్యం పర్యవేక్షించే కార్యక్రమాన్ని కూడా 2022 నుండి నిర్వహిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా పేద ప్రజలకు ఉపయోగపడే రీతిలో లాభాపేక్ష లేకుండా అత్యంత అందుబాటైన ధరలలో ఆధునిక చికిత్స మెడిసిటీ లో లభిస్తుందన్నారు.